# వర్షాల కారణంగా జలమయమైన కాలనీలకు సహాయ చర్యలు..

## కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పివిఆర్ కాలనీ, పద్మావతి కాలనీ, మైల్ స్టోన్ కాలనీ లో వర్షపు నీరు చేరి ఇబ్బందికరంగా ఉందని కాలనీవాసులు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సమాచారం ఇవ్వడంతో స్పందించిన కార్పొరేటర్ సంబంధిత జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, హైడ్రా,జలమండలి అధికారులతో మాట్లాడి వర్షపు నీరు పోయే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,డివిజన్ పరిధిలోని ఏ కాలనీలోనైనా వర్షపు నీరు ఉంటే వెంటనే సమాచారం తెలియజేయాలని, సంబంధిత అధికారులతో వెంటనే సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు రాకూడదని భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే సూచన ఉందని తెలపడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, లోతట్టు ప్రాంతంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరివెన్నెల,భవ్య రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం ఏ ఈకార్తీక్,హైడ్రా మేనేజర్ సతీష్, జిహెచ్ఎంసి జవాన్ యాదయ్య పద్మావతి కాలనీ అధ్యక్షులు రాజు గౌడ్, పివిఆర్ కాలనీ అధ్యక్షులు నరేష్ యాదవ్,మైల్ స్టోన్ కాలనీ అధ్యక్షులు, వెంకటేష్,సుధాకర్, రాము,శ్యామ్ కుమార్,తదితరులు ఉన్నారు.

# బదిలీలు బాధాకరమే :ఉప్పల్ ఎంఈఓ




**ప్రజావినికిడి,(నాగోల్): ప్రతినిధి,సెప్టెంబర్12,** ప్రభుత్వ ఉద్యోగంలో బదిలీలు బాధాకరమేనని ఉప్పల్ మండల విద్యాధికారి రామారావు అన్నారు.ప్రపంచంలోనే ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని, ఉత్తమ సేవలతోనే సమాజంలో తగిన గుర్తింపు ఉంటుందని నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పేర్కొన్నారు.నాగోల్ జైపురికాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత కొన్నేళ్లుగా ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన బత్తుల శ్రీనివాస్ రెడ్డి కాప్రా మండల ప్రాథమిక ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా జైపూరికాలనీ ఎంపీపీ పాఠశాల ఆవరణలో శుక్రవారం అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ వరలక్ష్మి, పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయుడు అనంతరెడ్డిల ఆధ్వర్యంలో శ్రీనివాసరెడ్డికి వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంఈఓ రామారావు, కార్పొరేటర్ చింతల అరుణలు విచ్చేసి ప్రసంగించారు. పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధిపర్చడమే కాకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో తీవ్ర కృషి చేసిన బత్తుల శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర స్థాయి లోనే పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చారన్నారు. అనంతరం అతిథులతో పాటు మండలంలోని పలు పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బత్తుల శ్రీనివాసరెడ్డికి పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సన్మానించి ఘనమైన వీడ్కోలు పలికారు. అదేవిధంగా ప్రైమరీ పాఠశాల నుంచి ఉన్నత పాఠశాలకు హెచ్ఎంగా బదిలీకావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తవరుస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వమే భరోసా..

## షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్..

### కొత్తూరు,నందిగామ మండలాల కళ్యాణ లక్ష్మి,సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత..





**ప్రజావినికిడి,(షాద్ నగర్)** :ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం వద్ద నిధులు లేవు.. ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉంది..అయినా వెనక్కి తగ్గకుండా నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో కొత్తూరు,నందిగామ మండలాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు,సీఎం సహాయనిధి చెక్ లను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఒక నిరంతర ప్రక్రియ గా దీనిని కొనసాగించడం జరుగుతుందన్నారు.అనారోగ్య బాధితులకు ఆరోగ్యశ్రీ తో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు నివారించే దిశగా సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందజేస్తున్నామని వెల్లడించారు.రెండు కలిపి రూ.24 లక్షల రూపాయలను 80 చెక్కుల రూపంలో అందిస్తున్నామని వెల్లడించారు.ఆరోగ్య సమస్యలతో సతమయ్యే నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# వాస్తు శాస్త్రాన్ని పాటించండి.. సుఖశాంతులతో జీవించండి..

వాస్తు:వాస్తు అంటే "నివాసం" లేదా "నిర్మాణం".

శాస్త్రం:శస్త్రం అంటే నియమాలను వివరించే లేదా శాసించే "శాస్త్రం"

మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**ప్రజావినికిడి,(షాద్ నగర్):సెప్టెంబర్ 12,** షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పట్టణంలోని అయ్యప్ప కాలనీలో రచయిత కొప్పుల మదన్ మోహన్ రెడ్డి,రచించిన వాస్తు పుస్తకాన్ని ఆవిష్కరించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ,వాస్తు శాస్త్రం అంటే నివాసాల నిర్మాణానికి సంబంధించిన శాస్త్రం లేదా వాస్తుశిల్పం యొక్క శాస్త్రం అని అర్థం.ఇది భవనాల రూపకల్పన నిర్మాణానికి మార్గనిర్దేశం చేసే ఒక ప్రాచీన భారతీయ శాస్త్రం,ఇది భూమి,నీరు,అగ్ని,గాలి,ఆకాశం అనే ఐదు ప్రాథమిక అంశాలను శాస్త్రీయంగా సమతుల్యం చేయడం ద్వారా ఆరోగ్యం,సంపద మరియు శ్రేయస్సును పెంచుతుంది.. ప్రకృతి శక్తులతో అనుగుణంగా భవనాలను నిర్మించడం,భవనాలలో నివసించేవారికి ప్రశాంతత,ఆరోగ్యం, సంపద శ్రేయస్సును అందించడం నిర్మాణంలో సరైన దిశలు,కొలతలు ప్రదేశాలను ఉపయోగించడం ద్వారా సానుకూల వాతావరణాన్ని సృష్టించడం అని తెలిపారు.

# ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని పోలీస్.. : ఏసిపి కృష్ణయ్య..










**ప్రజావినికిడి,(నాగోల్):** నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధి లో రాచ కొండ కమీషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు ఎల్బీనగర్ డివిజన్ ఏసిపి కృష్ణయ్య గౌడ్ ఆదర్వ%శీ%లో కనిపించే పోలీసింగ్ ను.బండ్లగూడ %శ% రోడ్ నందు నాగోల్ పోలీస్ లు రిక్కి నిర్వహించడం జరిగింది ఇందు లో ట్రాఫిక్ నియమాలు, సైబర్ క్రైమ్,సీసీటీవీ ల ఉపయోగాలు, పిడ్రగ్స్,మహిళలు, వృద్దులు,పిల్లల పై జరిగే నేరాలు, సమాజంపట్ల పౌరుల భాద్యతల,గురించి ఏసీపీ వివరించారు.ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని పోలీస్..అని, సమాజం లో నేరల నియంత్రణ పట్ల భాద్యత గా వ్యహ రించాలి అని చెప్పారు.గణేష్ నిమజ్జనం సాఫిగా జరిగినందుకు సహకరించిన యువతకు ప్రజలందరి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఇన్స్పెక్టర్ మక్బుల్ జానీ,ఎస్సై రమేష్, ఎస్సై ధశరథ,ఎస్సై శివ నాగ ప్రసాద్, కానిస్టేబుల్ లు పాల్గొన్నారు

# సిపియం పార్టీ యన్ టి ఆర్ నగర్ శాఖ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమవర్ధంతి ఘనంగా నివాళి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** ఆర్ కే పురం డివిజన్ యన్ టి ఆర్ నగర్ అంబెడ్కర్ విగ్రహం వద్ద సిపియం పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి సిపియం యన్ టి ఆర్ నగర్ శాఖ కార్యదర్శి యం.గోపినాయక్ సరూర్ నగర్ సర్కిల్ కార్యవర్గ సభ్యులు కట్ట శ్రీనివాస్ లు చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించి వారు మాట్లాడుతు సీతారాం ఏచూరి యస్ ఎఫ్ ఐ విద్యారతి సంఘం లో ఎంతో చురుకుగా ఉద్యమాల పోరాటాలు చేసి 1975 లో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ తీసుకొచ్చి కమ్యూనిస్టు పార్టీల పై దామన కాండ సృష్టించి కమ్యూనిస్ట్ లు భారతదేశం లో ఎక్కడ కన్పిస్తే అక్కడే కాల్చి చాపించిన సమయంలో సీతారాం ఏచూరి ఆరోజులోనే కాంగ్రెస్ పార్టీ ఇందిరాగాంధీ ప్రభుత్వన్ని ఎదిరించి సవాలు విసిరాన సీతారాం ఏచూరి అన్ని అన్నారు.
భారతదేశం లో ఇండియా కూటమి ఏర్పడటానికి సీతారాం ఏచూరి ముఖ్య పాత్ర పోసించారు.
అలాగే భారతదేశం లో మతోన్మాడానికి వెతిరేకంగా అన్ని వామపక్ష పార్టీ లన్ని ఏకథటిమీద తీసుకొచ్చి మతోనమాదం ఏతిరేకంగా పోరాటం చేశారు సీతారాం ఏచూరి మరణం పట్ల భారతదేశానికి తీరని లోటు అనిన్నారు.ఈ కార్యక్రమంలో యన్ టి ఆర్ నగర్ సిపియం పార్టీ నాయకులు కళావతి లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కర్మన్ ఘాట్ శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** అచ్చంపేట నియోజక వర్గ ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ శుక్రవారం ఈ రోజు శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానమును సందర్శించి శ్రీ స్వామి వారి దర్శనం చేసుకున్నారు.ఆలయ చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, ధర్మకర్తలు కొండ్రా సంతోష్ కుమార్, తోకటి కిరణ్ కుమార్ వారికి స్వాగతం పలికి స్వామీ వారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహింప చేసి వేద పండితుల ఆశీర్వచనము ప్రసాదములు అందచేశారు.



